క్లుప్తంగా

గుణాత్మక విద్య అందించాలి



నిజామాబాద్‌నాగారం:ఉపాధ్యాయులు గుణాత్మక విద్యను బోధించాలని తెలంగాణ రచయితల వేదిక జిల్లా అధ్యక్షుడు ప్రేమ్‌లాల్ పేర్కొన్నారు.వినాయక్‌నగర్‌లోని సంఘ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయనమాట్లాడారు.ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని కోరారు.ప్రధాన కార్యదర్శి వేములశేఖర్,గణేష్ తదితరులున్నారు.

ప్రజాగ్రహానికి గురికాక తప్పదు



ఖలీల్‌వాడి: ప్రజలకు ఇచ్చినటువంటి హామీలు నెరవేర్చని ఏ ప్రభుత్వమైనా ప్రజాగ్రహానికి గురికాక తప్పదని సీపీఐ నేత సుధాకర్ పేర్కొన్నారు. నగరంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వం 32 కాలేజీలు ఏర్పాటు చేసే బదులు ఫేక్ ప్రచారాన్ని తిప్పుకొట్టేందుకు 32 యూట్యూబ్ ఛానల్‌ను పెట్టాల్సింది అంటూ ట్విట్టర్‌లో కేటీఆర్ షేర్ చేయడం హాస్యాస్పదమని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతోనే శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రజాఆగ్రహానికి గురయిందన్నారు. నాయకులు రంజిత్, ఇమ్రాన్ ఆలీ, ఆనంద్ పాల్గొన్నారు

నూతన కార్యవర్గం ఎన్నిక



నిజామాబాద్‌అర్బన్: నగరంలోని బైపాస్ రోడ్‌లోగల డాక్టర్స్ కాలనీ నూతన కార్యవర్గంను సోమవారం ఎన్నుకున్నట్లు కాలనీ అధ్యక్షుడు పడకంటి రాము తెలిపారు. ఉపాధ్యక్షుడిగా గనిశెట్టి రాములు, జనరల్ సెక్రెటరీగా అంకం విద్యాసాగర్, జాయింట్ సెక్రెటరీగా తలపాటి చెన్నారావు, క్యాషియర్‌గా పాతూరు భరణి క్రిష్ణ, ఎక్జిక్యూటివ్ మెంబర్స్‌గా గంగోని మోహన్, నిచ్చెంగ్ సంతోష్, ఎలిగేటి గంగాధర్, అడ్వైసర్లుగా మర్నేని కిషన్‌రావు, మిసరి సురేందర్, కొట్టూర్ మహేందర్, చెరుకు రాజేశం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ



నిజామాబాద్‌నాగారం: హైదరాబాద్‌లోని స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో సోమవారం ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్రశాఖ వార్షిక క్యాలెండర్‌ను స్పీకర్ ప్రసాద్ కుమార్ చేతులమీదుగా ఆవిష్కరించారు. రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు అంజయ్య, దానయ్య, రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మోతి సాయన్న, కోశాధికారి నాంది సుశీల్ కుమార్, జిల్లా అధ్యక్షుడు రామ్ చందర్ గైక్వాడ్ తదితరులు పాల్గొన్నారు



మోపాల్(నిజామాబాద్‌రూరల్): నగరశివారులోని బోర్గాం(పి)లోగల కిసాన్ మున్నూరు కాపు కమ్యూనిటీ హాల్ ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను సోమవారం సంఘ ప్రతినిధులు ఆవిష్కరించారు. మాజీ జెడ్పీటీసీ, సంఘం సలహాదారులు పుప్పాల శోభ, అధ్యక్షుడు బంటు గంగదాస్, నాయకులు చిట్టి సాయిరెడ్డి, చిట్టి నారాయణరెడ్డి, గంగారాం, సాయికుమార్, బంటు రమేష్, చిట్టి పండరి, చిట్టి మోహన్, తదితరులు పాల్గొన్నారు.

అనాథలకు మిఠాయిల పంపిణీ



సిరికొండ: మండలంలోని తూంపల్లికి చెందిన హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం న్యూ ఇయర్ సందర్భంగా నగరంలోని వివిధ ప్రాంతాల్లో అనాథలకు, వృద్ధులకు పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. ఫౌండేషన్ అధ్యక్షుడు అయినాల శ్రీకాంత్, సభ్యులు గంగాధర్, రాజేందర్, నవీన్, బాలరాజు, తిరుపతి పాల్గొన్నారు.

ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు



నగరంలో సిల్వర్ జూబ్లీ నూతన సంవత్సర వేడుకలు జరుపుకుంటున్న కుటుంబాలు



ముబారక్‌నగర్ శివారులో నూతన సంవత్సర సంబురాలు చేసుకుంటున్న యువకులు

డిచ్‌పల్లి/సిరికొండ/నిజామాబాద్‌అర్బన్/సుభాష్‌నగర్/నిజామాబాద్ సిటీ/నిజామాబాద్‌రూరల్: నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో ప్రజలు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం అర్ధరాత్రి వరకు చిన్నా పెద్ద తేడా లేకుండా అందరూ విందులు చేసుకుంటూ, నృత్యాలు చేసుకుంటూ 2024 నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. అనంతరం కేక్ కటింగ్, టపాసులు కాలుస్తూ సంబురాలు చేసుకున్నారు. నగర శివారు ప్రాంతాల్లో పలువురు విందులు ఏర్పాటు చేసుకున్నారు. ఒకరినొకరు నూతన సంవత్స శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. అనంతరం సోమవారం వేకువజాము నుంచే ప్రజలు ఆలయాలకు పోటెత్తారు. నూతన సంవత్సరం సందర్భంగా ఆలయాల్లో పూజలు నిర్వహించారు. వినాయక్‌నగర్ ఓల్డ్ హౌసింగ్‌బోర్డు కాలనీకి చెందిన ఐదు జంటలు ప్రతి సంవత్సరం కొత్త సంవత్సర వేడుకలు ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు. గత 25 సంవత్సరాలుగా నిరంతరంగా వారు జరుపుకునే కొత్త సంవత్సరం వేడుకలు మరిన్ని జంటలకు ఆదర్శంగా నిలుస్తోంది. సుభాష్‌నగర్ చర్చిలో నూతన సంవత్సర సందర్భంగా ఫాదర్ జోసఫ్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.



మాధవనగర్ సాయిబాబా ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

కలెక్టర్, ఎమ్మెల్యేలకు శుభాకాంక్షల వెల్లువ..

కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతుకు, రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డికి సోమవారం వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నోట్‌బుక్కులు, పెన్నులు అందజేశారు. తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ (ట్రెసా) ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డిని సోమవారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా రెవెన్యూశాఖను బలోపేతం చేసి గ్రామ పరిపాలన వ్యవస్థను పునర్నిర్మించాలని సీఎంను ట్రెసా ప్రతినిధులు కోరారు. రాష్ట్ర అధ్యక్షుడు వంగా రవీందర్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి గౌతమ్‌కుమార్, నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు రమన్‌రెడ్డి, నాయకులు చక్రవర్తి, బాణాల రాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.







లొంకలో అన్నదానం చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు.. రూరల్ ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న సిరికొండ కాంగ్రెస్ నేతలు.. మోపాల్ నాయకులు



సీఎం రేవంత్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ట్రెసా ప్రతినిధులు



కలెక్టర్‌ను కలిసిన రోటరీ సభ్యులు..



ఈ-పంచాయతీ ఆపరేటర్లు..

గడపగడపకు అయోధ్య అక్షింతల పంపిణీ

పలు డివిజన్లలో శోభాయాత్ర నిర్వహణ

నిజామాబాద్ సిటీ: జిల్లాలో సోమవారం నుంచి గడపగడపకు అయోధ్య శ్రీ రాముని అక్షింతల పంపిణీ కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. ఈ నెలా 22న అయోధ్యలో శ్రీ రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం జరుగనున్న నేపథ్యంలో దేశ ప్రజలందరినీ ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలని శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ వివిధ కార్యక్రమాలను రూపొందించింది. ఇందులో భాగంగా అయోధ్యలో ప్రత్యేక పూజలు చేసిన అక్షింతలను దేశంలోని ప్రతి ఇంటికి పంపిణీ చేయాలని కార్యక్రమాన్ని ముందుకుతీసుకువచ్చింది. గత నెలా డిసెంబర్ 8న జిల్లాకు అయోధ్య నుంచి అక్షింతల కలశాలు చేరాయి. వీటిని కొద్దిరోజులపాటు రాంమందిరాలలో ఉంచి, అనంతరం కలశాలకు శోభాయాత్ర నిర్వహించి అక్షింతల గురించి ప్రజలకు అవగాహన పరిచారు. జనవరి 1 నుంచి 15 వరకు జిల్లాలో ప్రతి ఇంటికి అక్షింతలను పంపిణీ చేసేందుకు బీజేపీ, ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్‌ల ఆధ్వర్యంలో కార్యక్రమం మొదలయ్యింది. తొలిరోజు సోమవారం నగరంలోని గోల్ హనుమాన్ ప్రాంతంలో విశ్వహిందూ పరిషత్ నగర ప్రబారి ధాత్రిక రమేష్ ఆధ్వర్యంలో అక్షింతల పంపిణీ చేపట్టారు. ఓబీసీ మోర్చా బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ గిరిబాబు, రాంప్రసాద్ చటర్జీ, ఆర్యసమాజ్ లైబ్రరీ అధ్యక్షుడు రసమల్ల గంగాధర్, రాంమోహన్, ఉమాపతి, ప్రదీప్, శివ, చరణ్, అజయ్ నరేష్ గౌడ్ పాల్గొన్నారు. నగర శివారులోని లక్ష్మీ ప్రియనగర్ కాలనీలో, ముబారక్‌నగర్ సాయిటవర్స్‌లో అయోధ్య రాముడి అక్షింతల శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మహిళలు హారతులతో శోభాయాత్రకు స్వాగతం పలికారు. శోభాయాత్ర సమన్వయకర్తలు రామ్‌నరేష్ కుమార్, రణదీష్, శ్రీనివాసరెడ్డి, ముత్తన్న, రాజేశ్వర్ రెడ్డి, సురేందర్ గౌడ్, లక్ష్మణ్ రావు, రాజు, నవీన్ రావు, బాల కుమార్, సింహా చలం,, కిషోర్, సంజీవ రెడ్డి, రామా రావు, మహేష్, బాల్‌రావు పాల్గొన్నారు.



లక్ష్మీప్రియనగర్‌లో అక్షింతల శోభాయాత్ర



ముబారక్ నగర్‌లో..



గోల్‌హనుమాన్ ప్రాంతంలో రాముడి అక్షింతలను పంపిణీ చేస్తున్న బీజేపీ నాయకులు

సంక్షిప్తం

ఉత్తమ న్యూస్ రీడర్‌కు సన్మానం



నిజామాబాద్‌నాగారం: హైదరాబాద్‌లోని త్యాగరాయ గాన సభలో సోమవారం లలిత కళాతోరణం 21వ వార్షికోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా ఉత్తమ న్యూస్ రీడర్‌గా జమాల్‌పూర్ ప్రియాంకను హైకోర్టు జడ్జి సుధ సన్మానించారు. జిల్లాకు చెందిన ఓ సీనియర్ జర్నలిస్ట్ కూతురు ప్రియాంక ఓ టీవీ ఛానెల్‌లో గత కొన్ని సంవత్సరాలుగా పని చేస్తుంది. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సొంత పనులకు జీపీ ట్రాక్టర్ వాడకం!

ఇందల్వాయి: మండలంలోని దేవీతండా జీపీ ట్రాక్టర్‌ను కొందరు తమ సొంత పనులకు వాడుకుంటున్నారని, అలాంటి వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు తెలిపారు. సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి కనుసన్నల్లోనే జరుతున్నా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. డీపీవో స్పందించి వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఆర్థికసాయం అందజేత

ఇందల్వాయి: మండలంలోని గౌరారం గ్రామానికి చెందిన గూండ్ల సాయిలు సోమవారం అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడి అంత్యక్రియల నిమిత్తం మాజీ ఎంపీపీ, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఇమ్మడి గోపి రూ.10వేలను బాధిత కుటుంబానికి అందించారు. సర్పంచ్ ఇమ్మడి లక్ష్మి, గ్రామస్తులు ఉన్నారు.

వృద్ధులకు దుస్తుల పంపిణీ

వర్ని (మోస్రా): ఎస్ఆర్ఐ అవుట్‌లెట్ సాఫ్ట్ సంస్థ వ్యవస్థాపకుడు నరసింహారావు మండలంలోని చింతకుంట గ్రామంలో ఉన్న అనాథ వృద్ధాశ్రమంలో వృద్ధులకు సోమవారం చీరలు, పంచలు, పండ్లు పంపిణీ చేశారు. ఆశ్రమం నిర్వాహకులు బాలగంగాధర్, వీరేశం, గంగామణి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి ఆర్థికసాయం

బాల్కొండ: నాగ్‌పూర్‌లో ఇంజినీరింగ్ చదువుతున్న మెండోరా మండలం పోచంపాడ్‌కు చెందిన స్వాతికి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి ముత్యాల సునీల్ రెడ్డి రూ.25వేల ఆర్థికసాయం చేశారు. ఈ మేరకు పార్టీ నాయకులు స్వాతి తల్లి సునీతకు సోమవారం నగదును అందజేశారు. ఇంజినీరింగ్ ఫైనలియర్ చదువుతున్న స్వాతి.. ఫీజు చెల్లించేందుకు డబ్బులు లేకపోవడంతో సునీల్‌రెడ్డిని ఫోన్‌లో సంప్రదించింది. ఆయన వెంటనే స్పందించి ఆర్థికసాయం చేశారు. కార్యక్రమంలో నాయకులు రమేశ్, అజ్జు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం

బోధన్‌టౌన్ (బోధన్): బోధన్ లయన్స్ క్లబ్ ఆఫ్ రాయల్ ఆధ్వర్యంలో సీఎస్ఐ చర్చిలో 110 మంది పేదలకు సోమవారం అన్నదానం చేశారు. అనంతరం బదిలీపై వెళ్లనున్న పట్టణ సీఐ ప్రేమ్‌కుమార్‌ను సన్మానించారు. కార్యక్రమంలో రవి, ప్రభాకర్, జ్యోతిరాజ్, సందీప్, దాస్, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

బహుజన రాజ్యం కోసం ఉద్యమించాలి

ఖలీల్‌వాడి: భీమాకోరేగావ్ అమరవీరుల స్ఫూర్తితో బహుజన శ్రామికవర్గ ప్రజాస్వామ్య రాజ్యం కోసం ఉద్యమించాలని బహుజన లెఫ్ట్ పార్టీ (బీఎల్పీ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, కన్వీనర్ దండి వెంకట్ పిలుపునిచ్చారు. నగరంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన భీమాకోరేగావ్ అమరవీరులకు నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 1818కి పూర్వం మహారాష్ట్రలో పీష్వా బ్రాహ్మణ ప్రభుత్వ సైన్యానికి, దళితులకు మధ్య జరిగిన యుద్ధంలో 23 మంది యోధులు వీరమరణం పొందారన్నారు. వారి పోరాటాన్ని కొనియాడారు. పార్టీ ప్రతినిధులు సబ్బని లత, గీతాంజలి, దండు జ్యోతి, మధు, రాజేందర్, రాజు, శ్రీమాన్, రాజ్ కుమార్, గంగాధర్, నర్సింగ్ పాల్గొన్నారు.

ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేయాలి

డొంకేశ్వర్(ఆర్మూర్): డొంకేశ్వర్ మండల కేంద్రంలో ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మారంపల్లి గంగాధర్ అధికారులను కోరారు. డొంకేశ్వర్ మండలంలో ఆధార్ కేంద్రాలు లేకపోవడంతో ప్రజలు వేరే ప్రాంతాలకు వెళ్లడం ఇబ్బందిగా మారిందన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని అధికారులు డొంకేశ్వర్ మండల కేంద్రంలో ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

ఆధ్యాత్మికం

వైభవంగా మల్లన్న జాతర



ధర్పల్లి: మండలంలోని దుబ్బాక గ్రామంలో కుర్మ, గొల్ల యాదవ సంఘం ఆధ్వర్యంలో సోమవారం మల్లయ్య జాతరను ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామివారికి పసుపు బండారుతో అభిషేకాలు నిర్వహించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి కల్యాణాన్ని వైభవంగా జరిపారు. సంఘ సభ్యులు సాయంత్రం బోనాలను ఊరేగింపుగా ఆలయం వద్దకు తీసుకువచ్చారు. అనంతరం మొక్కలు చెల్లించి, నైవేద్యాలు సమర్పించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు.

నేటి నుంచి ఆర్యనగర్‌లో ప్రవచనాలు

నిజామాబాద్ సిటీ: తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నేటి నుంచి నగరంలోని ఆర్యనగర్ లక్ష్మీవేంకటేశ్వర ఆలయంలో ఉపన్యాస, భజన, ప్రవచనాలు జరుగుతాయని పరిషత్ ప్రతినిధి సీతారామచంద్ర స్వామి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెలా 2నుంచి 6వరకు ఉదయం 10నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు ఈ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. 5న శుక్రవారం కుంకుమార్చన నిర్వహించనున్నట్లు తెలిపారు.

బాసరలో అర్బన్ ఎమ్మెల్యే పూజలు



సుభాష్‌నగర్: నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ సోమవారం బాసర సరస్వతీ ఆలయంలో అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా వేద పండితులు ఆయనను ఆశీర్వదించి, తీర్థప్రసాదాలు అందజేసి, సన్మానించారు. బీజేపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నరేంద్రాచార్య స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే..



నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ సోమవారం జుక్కల్‌లో నరేంద్రాచార్య స్వామివారిని దర్శించుకున్నారు. ఈసందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను స్వామి వారు కొనియాడారు. అనంతరం ఎమ్మెల్యేలను నరేంద్రచార్య స్వామి ఆశీర్వదించారు.

ఘనంగా సంతమల్లన్న జాతర



జాతరలో మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు

వేల్పూర్: మండలంలోని అంక్సాపూర్‌లో సంతమల్లన్న జాతరను సోమవారం ఘనంగా నిర్వహించారు. అంక్సాపూర్ గ్రామస్తులతోపాటు ఆర్మూర్ డివిజన్ పరిధిలోని మండలాలు, దూర ప్రాంతాల నుంచి వేలాదిగా తరలివచ్చిన భక్తులు సంతమల్లన్నకు మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో పూజారులు సంప్రదాయబద్ధంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆదివారం రాత్రి ప్రత్యేక పూజల అనంతరం గ్రామం నుంచి డప్పువాయిద్యాలతో రథాన్ని గుట్టకు తీసుకెళ్లారు. అర్ధరాత్రి సంతమల్లన్న, మండాలమ్మ కల్యాణాన్ని జరిపించారు. జాతర కార్యక్రమాల్లో సోమవారం మధ్యాహ్నం డప్పులు వాయిస్తూ వైభవోపేతంగా గుట్టపైన ఆలయం నుంచి కింద ఉన్న రథం వద్దకు సంతమల్లన్న హోమాలను తీసుకువచ్చి బలిహారణం నిర్వహించారు. అనంతరం గుట్టచుట్టూ రథోత్సవాన్ని నిర్వహించారు. సంతమల్లన్న దీవెలనను కోరుతూ గ్రామస్తులు, యువకులు రథాన్ని లాగారు. జాతరలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. స్థానిక సర్పంచ్ ఎడ్ల రాజేశ్వర్‌రెడ్డి, ఎంపీటీసీ రవి, నాయకులు దేగాం రాములు, మిట్టపల్లి మహిపాల్, పెద్ద మల్లారెడ్డి, పారుటి గంగయ్య, నేరేళ్ల రాజేశ్వర్, కొంతం దేవన్న తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	20	40	గాజరుగడ్డ	40	60
బెండకాయ	60	90	పచ్చిమిర్చి	50	75
బీరకాయ	60	90	దోసకాయ	20	40
దొండకాయ	40	60	ఆలుగడ్డ	16	30
బీర్నీసుకాయ	40	70	గోబిగడ్డ	20	40
కాకరకాయ	40	60	గోబిపువ్వు	40	60
వంకాయ	20	40	బీట్‌రూట్	30	60
పాలకూర	30	50	కరివేపాకు	60	80
మెంతికూర	70	100	చామగడ్డ	40	60
కొత్తిమీర	30	50	గోరుచిక్కుడు	50	70
పుదీనా	50	80	చిక్కుడుకాయ	60	80
క్యాప్సికం	50	80			

– సుభాష్‌నగర్

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	63,450	వెండి (కిలో)	77,300
22 క్యారెట్స్	58,506		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	180
		లైవ్	140
స్కిన్‌లెస్	210	మటన్	800

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-2	సలార్ 10.20, 7.20, 10.30 హాయ్ నాన్న(తెలుగు)-1.30 డెవిల్(తెలుగు)-4.25
స్క్రీన్-3	డెవిల్(తెలుగు)-10.15,7.30,10.30 సలార్(తెలుగు)- 1.10,4.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	సలార్(తెలుగు)- 11.25, 6.10, 9.45 బాబుల్‌గమ్(తెలుగు)-3.00
స్క్రీన్-2	డెవిల్(తెలుగు)-11.15,6.00 సలార్(తెలుగు)-2.25 9.10
స్క్రీన్-3	బద్మాష్ గాలీకీ(తెలుగు)-12.25 ఉమాపతి(తెలుగు)-3.15 హాయ్ నాన్న(తెలుగు)-6.45 యానిమల్(తెలుగు)-10.00
స్క్రీన్-4	డుంకీ(హిందీ)-12.20 6.55 హాయ్‌నాన్న(తెలుగు)-3.40 బబుల్‌గమ్(తెలుగు)-10.15
దేవి	డెవిల్(తెలుగు)
నటరాజ్	బబుల్‌గమ్(తెలుగు)
లలితామహల్	సలార్(తెలుగు)
విజయ్	సలార్(తెలుగు)